## సంక్రాంతి కథల పోటీలో రు. 116/- కన్సొలేషన్ బహుమతి పొందిన కథ

### జీవితం సముద్రం అయితే ప్రశ్నలు అలలు! అలలు ఆగేదెప్పుడు?

"ఈ కవచాలు చాలా బరువుంటాయేమో కదు మమ్మీ, మరి అప్పటివాళ్ళు యుద్ధాలు చేస్తే యింత బరువుండే వాటితో కష్టంకదా?"

శతాబ్దాల చరిత్ర చిహ్నాల్ని నిర్లిప్తంగా చూస్తూన్న నేను ఈ ప్రశ్నలోని పసితనపు నవ్వడి వీపును తాకి వెనుదిరిగి చూశాను.

తెల్లని లాల్చీ, షరాయీ వేసుకొన్న ఓ పిల్లాడు. బహుశా పదేళ్ళ వయసు వుండచ్చు. ఒక చేత్తో పక్కనున్న తల్లిని లాగుతూ, మరో చేత్తో కవచాల్ని చూపిస్తున్నాడు. గోడల్నివున్న తైలవర్ణ చిత్రాల్ని చూస్తున్న ఆమె పిల్లాడిని చూడకుండానే-"టీచర్ నడుగు ఆ ప్రశ్నేదో" అంది.

ఆ పక్కన వున్నావిడ ఆ పిల్లాడిటీచర్. పిల్లాడి తల నిమిరి "మంచి సందేహమే వచ్చింది నీకు. కాని అప్పటి మనుషులు మనలా వుండేవారు కాదు, బలంగా వుండే వారు. అందుకని యివి వాళ్ళకి చాలా తేలిగ్గా అనిపించేవన్నమాట. అదిగో ఆ బొమ్మలో చూడు, సైనికులెలావున్నారో" అంటూ గోడమీది బొమ్మని చూపింది.

నా దృష్టి కవచాలమీదకు తిప్పాను. కంచుతో చాలాకాలం క్రితం చేసిన దృఢమయిన కవచాలు — గజ కుంభస్థలాల్లా వున్నాయి. వాటిమీద కాస్త మోటుగా లోహకారుల పనితనం.... మంచి ప్రశ్నే వేశాడీ పిల్లాడు అనుకొంటూండగా ఆమె మాటలు మళ్ళీ విన్పించాయి. పిల్లాడి తల్లితో కాబోలు అంటోంది.

"కానీ నా మనసు వొప్పుకోదండీ విషయాన్ని. మనుషులు ఎంత బలంగా వున్నా, ఏ కాలంవాళ్ళయినా తొడుక్కునే కవచాలు ఇంత బరువైతే ఎలా చెప్పండి? భద్రత కోసమేనా వీటిని వాడేది. దాన్నీ, దానివల్ల చూపించగలిగే ప్రతాపాన్నీ అలా వుంచండి. పారిపోయేందుకు కూడా వీలవదే. ఈ బరువు మనిషిని క్రుంగ దీసెయ్యదూ?"

ఈమాటలా కులీన స్త్రీకి అర్ధమయ్యేవో, లేదో కాని నాకు మాత్రం ఆశ్చర్యాన్ని కలిగించాయి. ఇంతసేపూ వూరుకొన్న నేను గొంతు పెగిల్చి అన్నాను: "చాలా సరయిన మాట అన్నారండీ మీరు."

ఆమె గోడ మీంచి చూపును కుతూహలంతో నా వైపు మరల్చి-

అయ్యో, ఆమె వసంత లక్ష్మి.

దిగ్భ్రమతో కేక పెట్టాలనుకొన్నాను. అవును, ఆమె వొదినే- వసంత వొదినే. ఎక్కడ చూసినా పోల్చుకోగలను. ముఖ్యంగా కాటుక పెట్టినట్లు, దీవంచుటూ చక్రం కట్టిన చీకటిలా నల్లగా ఆ కన్నుల్లోని మెరుపుకు కోటగట్టే అంచులు. చరిత్ర ఏనాడో పారేసుకొన్న బొద్ద ప్రవచనంలా వొక చెప్పలేని జీవిత రహస్యాన్ని ఆర్ద్రంగా దాచుకొన్న ఆమె కళ్ళ మీదితేమ వొకప్పుడు ఆమె యింట్లోవుండి చదువుకొన్న నాకు తెలిసినంత ఆత్మీయంగా మరెవరికి తెలుస్తాయి!

తేరుకొని ఆమెవైపు చూశాను. ఆమె చూపు అలానే నిల్చిపోయింది- కాలం పారిస్ పెయింటింగ్ అయి ఈ మ్యూజియంలో గోడకు వేలాడినట్లు.

"వొదినా" నెమ్మదిగా పిలిచాను.

ఏవేవో జ్ఞాపకాలు, ఆనందాలు, దుఃఖాలు పశ్చాత్తాపాలు వువ్వెత్తున చెలరేగి నా మనసును కల్లోల పరుస్తూండగా—

పిల్లాడు బొమ్మల్ని వొదిలి ఈ మనుషుల్ని చూస్తున్నాడు. అతని తల్లి వొదిన భుజం తట్టింది. వొదిన వొక్కసారి చిత్రంగా చూసి-

"ఎంత కాలం తర్వాత కనిపించావు! ఎంత ఆనందంగా వుందో తెలుసా?" అంది



## పరిచయం

పుట్టింది పద్దెనిమిదేళ్ళ క్రితం తూర్పు గోదావరి ఏజెన్సీ మల్లవరం తాలూకా, శరభవరంలో. తండ్రి శ్రీ వాడ్రేవు విశ్వేశ్వర వెంకట చలపతి, అక్కడ గ్రామకరణం, ఎలిమెంటరీ విద్య అక్కడే. హైస్కూలు, ఇంటర్ చదువు తాడికొండ, సాగర్ రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో, ఐఏఎస్ ఆశయంగా బి. ఏ. ప్రస్తుతం రెండోయేడు కాకినాడలో.

సాహిత్యంవల్ల ప్రభావితమయినందుకు తిరిగి సాహిత్యం ద్వారానే సమకాలీన జీవితాన్ని ప్రభావితం చెయ్యాలన్నది జీవితాదర్శం. చదువువల్ల కలిగిన మానసిక అరాచకం, మేధావికి తప్పని సంశయం, భవిష్యత్తుపట్ల వొకభయం. నాగరికతపట్ల వైముఖ్యం, మనిషిపట్ల కించిదవిశ్వాసం, నెక్ప్ఫలాంటి డీవియేషన్లూ జీవితాన్ని జవాబులేని ప్రశ్నగా మార్చబోతుంటే భవిష్యత్తు గతంలోకి దుఃఖించిన విట్టూర్పు ఈ కథ.

అప్పటికే వీటినడుమ పురుషోత్తముడల్లె నిల్చి కొంచెం నమ్మకమిస్తే కొండల్ని పిండి చేయగలిగే ఆగమగీతిని పల్కగలిగిన భారత దేశపు యిలియట్ బైరాగి స్మృతికి యీ తృణకంకణం అంకితం

— వాడ్రేవు చినవీరభద్రుడు

విరివిగా వ్యక్తమవుతూన్న సంతోషపు వెల్లువతో.

అవును. చాలా కాలం అయింది నేనామె నుంచి దూరంగా వచ్చేసి. మళ్ళీ యిప్పుడే కత్తుల మధ్య, కంచు కవచాల మధ్య యిలా.

"నాకు చాలా ఆశ్చర్యంగా వుంది."

కూడదీసుకొని అన్నాను కల్లోలితమయిన నా మనస్సు తాకిడికి తడబడుతూ. పక్కన వున్నావిడ ఆమె భుజం తట్టి "అయితే నేను వస్తానండీ. రేపు ఉదయాన్న వచ్చి చెప్తారుగా బాబుకి ట్యూషన్" అని డ్రైవర్ని కేకేసి పిల్లాడ్ని అప్పగించి తనూ బయల్దేరింది. పిల్లాడు టీచరమ్మకు ఓ నమస్కారం చేసి వెళ్ళిపోయాడు.

కొన్ని క్షణాలపాటు నేనూ, వాదినా, పారిస్ పెయింటింగ్స్ సజీవమయిన మౌనంలో వుండిపోయాం.

మౌనాన్ని కోస్తూ అడిగింది- "ఏమిటి యిక్కడ వుంటున్నావా? ఏదయినా జాబ్ గాని చేస్తున్నావా? దాదాపు ఆరేళ్ళయిందేమో నువ్వు చదువు పూర్తిచేసి...."

నేను నవ్వి అన్నాను- "సిటీలో ఉద్యోగం చేసేటంత అదృష్టవంతుణ్ణా, యిక్కడ ఒక బ్యాంక్‌లో లీవ్ వేకెన్సీ వచ్చింది. తెలిసిన వ్యక్తి ఒకాయన యిప్పిస్తే చేశాను. మొన్నటితో అయిపోయింది. యిదిగో యిలాటి పనులు కొన్నుండి ఆగిపోయాను. రెండు మూడు రోజుల్లో వెళ్ళిపోదామనుకొంటున్నాను."

"ఎక్కడికి!"

"ప్రస్తుతానికి యింటికి. ఇంక అంతకు మించి చేసేదేముంది. ఏ రాజమండ్రిలోనో, యెక్కడో ఏదో అవకాశానికి ప్రయత్నించటం."

ఆమె మొహంమీద చిన్న నిరాశ అలమింది.

"అంటే ఈ మధ్యకాలమంతా నిరుద్యోగంగా నేనా?"

"దాదాపుగా అంతే. ఏవో చిల్లరపనులు చేశానుగాని నిజానికి ఖాళీగానే గడిపానని చెప్పాల్సి వుంటుంది.... యింతకీ నా సంగతికేంగానీ నీ విశేషాలు చెప్పు, ఏమిటి సిటీనివాసమూ, ఈ ట్యూషనూ."

ఆమె మాట తుంచేస్తూ, నవ్వుతూ అడిగింది.


"నీకెలావుంది సిటీ జీవితం!"

వాక వుపన్యాసం యివ్వబోయి తమాయించుకొని మూడు ముక్కల్లో నా ఆవేదనంతా వెళ్ళబోశాను. "చిన్నపుడు చదూకొనే రోజుల్లో ఎన్ని కలలు కన్నామో తలుచుకొంటే ఆశ్చర్యమేస్తుంది. ఈ



ప్రపంచం ఇంత క్లిష్టమూ, సంకీర్ణమూ అని తెలిస్తే ఎంత కష్టమో కదా. ఇంత వేగంగా పరుగెత్తే ప్రపంచాన్ని చూస్తుంటే కళ్ళు తిరుగుతున్నాయి. బ్రతకలేమేమో నన్నభయం చాలాను. చావటం చేతకాక తప్ప నిజానికి సారంలేని క్షణాల కుప్పగా వుందిబతుకు."

ఆమె నిశ్శబ్దంగా బయటకి నడిచింది.




ఆమెనే అనుసరించాను. బయటికి వచ్చాక రోడ్డుమీది రద్దీని చూస్తూ కూడబలుక్కున్నట్టుగా అంది. "జీవించవలసిన వయసులోనే ఈ నిర్వేదం యింతగా ఆవరించింది. రేపు ఏం సాధించగలరు మీరు?"

నేను మాట్లాడక వూరుకొన్నాను ఆకాశంలో మబ్బుల్ని చూస్తూ.

త్వరగా
మూలశంకకు
నమ్మకమైన
హెడెన్‌సా
విరేచనముతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!

భరించలేని బాధ ఉందా? తీవ్రంగా దురద వుందా? మంటతో నెత్తురు పడుతుందా? అమోఘమైన చికిత్స. ఎంత మాత్రము కాలయాపన చేయవద్దు! ఉపేక్షిస్తే తీవ్రమైన పరిస్థితులకు దారి తీసి-శస్త్రచికిత్స తప్పనిసరి కాతుంది. సకాలంలో హెడెన్‌సాతో ఉపశమనాన్ని పొందండి. ఇది నమ్మకమైన జర్మను మూలశంక విరేచనము. 108 దేశాలలో వైద్యులందరూ శిఫారసు చేస్తున్నారు! హెడెన్‌సాలో ఉండే అమోఘమైన మందులు శీఘ్రంగా గుణాన్నిచ్చి బాధను దురదను శమింపజేస్తుంది-విరేచనము ఎంతమాత్రము కష్టమనిపించదు.

గమనించండి సకాలంలో హెడెన్‌సా చికిత్స చేసుకుంటే ముందుముందు శస్త్రచికిత్స అవసరముండదు!

3627 TG

ఆమె ఆటోనిపిలిచి "మీ రూమెక్కడ" అని నన్నడిగింది. చెప్పాను. ఆటో ఎక్కింది. నేనూ ఆశ్చర్యపోతూ ఎక్కాను.

"నా రూమ్ కెందుకు?" సందేహిస్తూ.

"ఏం? రాకూడదా?"

"ఛ, అదేం మాట, అలాగని కాదు.." అని మాటని తుంపేసి ఆమెనే చూస్తూ వుండిపోయాను.... ఆమె రోడ్డు మీది సందడిని చూస్తోంది.

పరిశీలనగా చూశాను. కొద్దిగా చిక్కింది. అయినా అదో అందం ఏదో సామెత చెప్పినట్టు. ఆమెనిలా చూస్తూవున్నకొద్దీ కాలం చాలా వెనక్కి అకస్మాత్తుగా తిరిగిపోయినట్టు- ఆమె రాజమండ్రిలో లెక్చరర్ జాబ్ చేస్తూన్న రోజుల నాటికి, ఆమె యింటవుండి నేను డిగ్రీ చదువు చదువుకొన్నప్పటి స్థితిలోకి, ఒక గతించిన సంచలనంలోకివెళ్ళిపోయినట్టనిపించింది. అప్పటిదాకానే నేను జీవించినట్టు, ఆ తర్వాత నా జీవితం ఒక పశ్చాత్తాపం మాత్రమే కనుక.

వేగంగా వచ్చే యెదురు గాలిని కోస్తూన్నట్టు ఆమె మొహం. గాలికి ఆమె ముంగురులు రేగి వూగుతున్నాయి... అడవిలో శీతలంగా ఏ మూలో పారే వూటకాల్వని కొండగాలి పరాకుగా తాకి పోతూన్నపుడు సహజంగా జరిగే చిన్న గడబిడలాంటి చిరాకే ఆమె మొహంమీద.

ఆటో దిగి రూంకి దారితీశాను.

రోడ్ల మీద రద్దీ పెరుగుతోంది. ఎండ కాస్త కాస్తగా పల్చబడుతోంది. టైం చూశాను. నాలుగున్నర కావొస్తోంది.

ఆమె రూంలో అడుగుపెట్టింది. కుర్చీ వేశాను.

వొద్దన్నట్టు చెయ్యూపి కిందనే చాప

పుస్తకాల అరవైపు వో రెండు నిమిషాలు చూసింది.

"చాలా అదృష్టవంతుణ్ణి వొదినా. ఈ రోజు నాకుకనిపించావు నా రూంని పావనం చేశావు...."ఇంకా ఏవన్నా మంచిమాటలు దొరికితేబాగున్ను చెప్పటానికనుకున్నాను.

ఆమె పెదాల పక్కగా జారిపోతూన్న నవ్వును తొక్కిపట్టి "అలాగా" అంది. నాకీమె అర్థం కావటంలేదు. అసలు గత కొంత సమయం చాలా అయోమయంలో పడేసింది నన్ను. లెక్చరర్ వుద్యోగం మానేసిందా? పెళ్ళి చేసుకొందా? యిక్కడ ఎక్కడుంటోంది? ఏం చేస్తోంది?

నేను అన్నీ అడిగేద్దామనుకునేంతలో "నాకు కాసేపు నిద్రపోవాలనుంది. ఉదయంనుంచీ చాలా అలసటగా వుంది. ఏమన్నా అభ్యంతరమా?" అంది చాప మీదే ఒరుగుతూ.

"మంచంమీద పడుకోరాదూ" సందేహిస్తూ అడిగాను.

"వొద్దులేవయ్యా. వొకదిండు వుంటే యివ్వు. యిలానే కునుకు తీసాను కాసేపు" అని కాస్తలో నిద్రలోకి జారింది.

ఆమెనే చూస్తూ కూర్చొన్నాను నేను.

ఏదో కలత నిదురతో రాత్రంతా వేసారి ఏ తెల్లవారు జామునో అలసటగా నిద్రపోయినట్టు వుంది ఆమె పడక. వొక యాతనపడ్డ నిష్కాపట్యం ఆమెను అలా చూస్తోవుంటే.... ఏదో కోరిక.... అంతలోనే బోలెడన్ని శంకలు. భయాలు మూలమూలల్నించీ లేచి నా మీద విరుచుకు పడ్డాయి.... బయటకు వచ్చేసి మెట్లమీద కూచొన్నాను. కొద్దిదూరంలోవున్న పారిజాతం చెట్టుమీంచి చల్లని వాసన గాలి హాయిగా వీస్తోంది పాతజ్ఞాపకంలా.

బహుశా పదేళ్ళ క్రితం కాబోలు టెన్త్ గట్టెక్కిన నన్ను నాన్న రాజమండ్రి తీసుకొచ్చి వదిన కాళ్ళదగ్గర పడేశాడు. "అమ్మాయీ నేను అశక్తుణ్ణి, చదువు చెప్పించలేను. ఆడకూతురిమీద భారం పడేస్తున్నాను" అన్నాడు. "అంతమాటా మామయ్యా. ఈ పిల్లాడ్ని నా కొడుకులా చూసుకోనూ" అంది వదిన. అలాగే చూసింది కూడాను- నా తల్లికన్నా యెక్కువగా.

నన్ను యింటర్‌లో చేర్పించింది, ఆ తర్వాత డిగ్రీ చదువూ.

ఒదిన గొప్పతనం నాకు నెమ్మదిమీద గాని తెలియలేదు. ఒదిన గొప్పతనం గురించి తలుచుకొన్నప్పుడు అప్పట్లో ఎవరో కవి మిత్రుడన్నమాట నాకు తలపుకొస్తుంది. ఆమెని నడిచి వొచ్చే కాంతి

ఎప్పుడు పొగిడినా ఆ ప్రతీక స్ఫురణ కొస్తుంది నాకు.

వొదిన నీడన నిల్చే నేను లోకాన్ని చూశాను.

ఈ ప్రపంచం ఇంత విశాలమైనదనీ, ఈ జీవితం ఇంత విలువయినదనీ వొదిన చెప్తేనే తెలిసింది నాకు. ఈ నాకున్న సాహిత్య పరిచయమూ, భావశబలతా, బుద్ధి విస్తీర్ణతా వొదినే నాకు అలంకరించింది.

ఆమె చాలా గొప్పగా పాడేది. ఆ గొప్పదనం మాత్రమే నాకు తెలుసు- పురా వాగ్గేయకారుని ప్రాశస్త్యంలా. అందులోని మాధుర్యం మాత్రం నాకు అనుభవంలోకి రాలేదు. ఆమె మంచి కవిత్వం కూడా పలికేది. ఆ కవిత్వంలోని మధుర శోకచ్ఛాయని చూసి ఎవరో ఆమెను హిందీలోని మహాదేవీ వర్మతో పోల్చటం నేను విన్నాను.

కాని వీటన్నిటి తర్వాతా, వీటినిమించి నాకు చాలా గొప్పగా చాలా ఎత్తులో కన్పించింది ఆమె జీవితం.

స్థిరమెవున్న వొక అస్తిత్వం, స్వతంత్రమూ, విశాలమూఅయిన జీవితదర్శనం వీటి మధ్య బేలన్స్ ఆమె చాలా సాధన మీద సాధించుకొంది. ఆ బేలన్స్ నన్ను నిరంతరం ఆశ్చర్యపరుస్తూండేది. ఆమె దగ్గర నేను మసలటం నా మహాదృష్టం అనుకొనేవాణ్ణి

ఆలోచనలు ఆపి లేచి టైం చూశాను.

ఆరు దాటింది, బయటకు చూశాను. దూరంగా రైల్వేస్టేషన్లో కలకలం, దీపాలు వెలిగించారు, చీకటి ముద్దల్లా గూడ్సు వేగన్లు. నిద్రపోతున్న గన్నేరు చెట్లు....

గదిలోకి వెళ్ళి వొదినని లేపాను, చివ్వున లేచింది. ఏదో కల తొణికినట్లు. ఏదో లోకాన్ని ఎవరో చెరిపినట్లు నిమిషం పాటు అలానే కూచొని, ఈ లోకంలో పడి "బాగా చీకటి పడ్డట్టుంది" అంటూ లేచింది.

మొహం కడుక్కోవటానికి నీళ్ళూ, సబ్బూ పెట్టి తువ్వాలు యిచ్చాను గూట్లోంచి అద్దమూ, దువ్వెనా తీసుకొని జడవిప్పి అల్లుకొంది. నేనీలోగా కాఫీ కలిపాను. అద్దం గూట్లో పెట్టి వచ్చి యెదురుగా చాపమీద కూచొని నన్ను నిశ్చలంగా చూసింది "నా తండ్రీ" అని అంటున్నట్టు ఆ నిశ్చలమయిన చూపులో ఒక లేత నీలపు నవ్వు.

ఏదో మాధుర్యవంతమయిన వొణుకు నా వెన్ను చివర కాని శంకలూ భయాలూ దాన్ని వెన్ను చివరే నొక్కేశాయి

కాఫీ తాగి లేచి "అయితే నువ్వు రేపు






సాయంకాలం మా ఇంటికి వచ్చి మా ఆతిథ్యం స్వీకరిస్తున్నావు. అవునా?" అంది

నేను తలూపి "కాని రేపు సాయంకాలం యూనివర్శిటీకి వెళ్దామనుకొంటున్నాను. బిహేవియరిజమ్ మీద ఏవో లెక్చర్లు వున్నాయిట. చదవటం ఎలానూ వడదు. కనీసం విన్నా....జీవితానికి ఉపయోగపడక పోవచ్చనుకో. కాని జస్ట్ క్యూరియాసిటీ" అన్నాను.

ఋణం


వ్యాపారాభివృద్ధి కోసం ఆకర్షణీయమైన షరతులమీద భవనం, వ్యాపారం, షాపులు, భూములు, థియేటర్లు, లిమిటెడ్ కంపెనీలు, పరిశ్రమలు వగైరాలపై రు. 20,000 లేక ఆపైన ఋణం లభించును.

వ్రాయండి లేదా సంప్రదించండి. ఫోన్ : 395126

**SUPREME CORPORATION (BANKERS)**

-15, "EVEREST" 7th Floor, Near Famous cine laboratory,
Tardeo Road, BOMBAY-400 034.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో.



ఆమె నా గోల ఓపిగ్గా విని "పోనీ ఎల్లుండి" అంది.

"అయ్యో ఎల్లుండి నేను వెళ్ళిపోతున్నానుకదా ఎలా?" అన్నాను.

నాకే ఆశ్చర్యం వేసింది నేనెవర్నని? నా భయాలకి అర్థం ఏమిటని? ఒక పరిపూర్ణమయిన వ్యక్తి ముందు, ఒక అద్దం ముందు నిలవటం చాలా కష్టం. వాళ్ళను భరించటం అంతకన్నా కష్టం.

"సరే నీ యిష్టం" అని ఆమె బయల్దేరింది.

"వొదినా, నీ బొట్టు చెరిగిపోయింది, చూసుకొన్నావా, యిందాక మొహం తుడుచుకొన్నపుడు కాబోలు" అన్నాను.

ఆమె నావైపు నిశితంగా చూసి "చూడగలిగిన వాళ్ళకి నా కళ్ళలో తు యిందాకటి కన్నా యిప్పుడే స్పష్టంగా తెలుస్తుంది కదా" అంది,

"ఆగు. నేనూ వస్తాను. ఈ చీకట్లో వొక్కర్తివీ ఏం వెళ్తావు? ఇంటిదాకా వసాను." అన్నాను. ఆమె నవ్వడిచేస్తూ నవ్వి "వెర్రితండ్రీ, నేనువెళ్ళగలను" అని వెళ్ళిపోయింది – 'చాలా ఆలస్యంగా అన్నావీ మాట, ఆరేళ్ళ క్రితం అనవలసిన మాట' అన్నట్టు.

నబ్బుగా రూంలోకి చేరాను.

ఒక గత సంగీతం యిక్కడ వినిపిస్తోంది. అది అంత తేలిగ్గా అందే రాగం కాదు. దాని వెనుక వొక దుఃఖం, వొక అనుభూతి వున్నాయి.

ఆ చాపమీద అలానే మేనువాల్చి గతంలోకి జారాను.

అటువంటి ఆనందప్రదమయిన రోజులు వొక్కసారి మారిపోయాయి. ఒదిన వొంటిదయిపోయింది. అంత కలకలమూ ఆగిపోయింది. స్నేహితులు రావడం మానేశారు. ఆ యింట్లో నేనూ, ఒదినా మాత్రమే. ఆమె చాలా సేపు యింట్లోనే వొంటరిగా ఆలోచిస్తూవుండేది. ఎప్పుడేనా చదివితే టాగూర్ కవిత్వం చదివేది. లేకుంటే చాలాసేపు అద్దాన్నీ, అద్దంలో తన్నీ చూస్తూ కూర్చొనేది.

"అద్దంలో అంతా బచ్చితమేగాని కుడి ఎడమలు మాత్రం తారుమారోయ్. అద్దంలో కూడా మనం మోసపోతామన్న మాట" అనేది.

అప్పటికి నేను బి.ఎ. చివరి నెలల్లో వున్నాను పరీక్షలకు దగ్గర్లో పరీక్షలవగానే ఏదో గొప్ప ఉద్యోగం, ఇల్లూ, అందమైన భార్య, బాధ్యత వొనగూడతాయనే చక్కని కలల మధ్యలో. ఆమె బాధ నాకీ కలల మధ్య అపశ్రుతిలా వుండేది. ఒకరోజు సాహసించి అడిగాను. "వొదినా ఏమిటీ వొంటరి నిట్టూర్పు? ఏమిటి నీ సమస్య" అని

నిజానికి అప్పుడు వదినకి బంధువుని నేనొక్కడ్నే. ఆమె తండ్రి పశ్చిమ గోదావరి జిల్లాలో ఏదో పల్లెటూళ్ళో వ్యవసాయం చేసేవాడు. పెద్ద కుటుంబం కాదు. మగపిల్లలు వ్యవసాయంలో వుండిపోయారు చదువబ్బక. తండ్రి డబ్బు పంపించి పిల్లని టౌన్లో పెట్టి చదివించాడు ఆ తర్వాత రకరకాల గొడవలకొద్దీ ఆమె కుటుంబంతో బంధం తెంపుకొంది

అందువల్ల నాకు గోదావరి వొడ్డున యిసకలో కూచొని ఓ పసక వెన్నెల రాత్రి ఆమె తన చరిత్ర యావత్తూ చెప్పింది. తన విశృంఖలమయిన జీవిత దర్శనాన్ని నా కళ్ళముందు పెట్టింది. కొన్ని కోట్ల గోదావరి కెరటాలు కడిగిన తర్వాత స్వచ్ఛంగా మెరిసే ప్రవాహపు యిసక అంచులా ఆమె నా ముందు మిగిలి నిల్చింది.

ఆమె చెప్పింది విన్నాను. కన్నీరు కార్చాను.

"అయ్యో వొదినా" అనగల్గాను.

"ఇప్పుడు నేను పెళ్ళి చేసుకోవాలి" అంది యిసుకలో బొమ్మలు గీస్తో.

నేను హర్షించలేకపోయాను. గంగావతరణాన్ని వొక్క పరమేశ్వరుడుమాత్రమే ఆహ్వానించగలడు. మహా వసంతాన్ని వొక్క అరణ్యం మాత్రమే భరించగలదు. ఒక మహా మార్దంగికుడి విలయలయలాంటి నడక వొదినది. ఈ నడకనీ, ఈ వసంతాన్నీ, ఈ ప్రవాహాన్నీ నాలు గోడల మధ్య యిరికించడం సాధ్యమా?

ఆమే యింకా అంది "తప్పదు. అందుకనే ప్రపంచంతో బంధాలు తెంపుకున్నాను. పెళ్ళిమీద నాకేనాడూ విశ్వాసం లేదు. దానిలో జీవం లేకపోయినా అది కవచంలాంటిది. భద్రతకోసం తప్పదు."

"తెలిసీఆపని చెయ్యటం ...."నసిగాను.

మెరుపు మెరిసిన ఒక తళుకు కన్నుల్లో తొణికి ఆమె అంది,

"నువ్వు నన్ను పోషించుకోలేవా, ఒక పిడికెడు ఆడదాన్ని."

నన్ను నేను సమాధానపరచుకోలేకపోయాను. ఏదీ ఒప్పుకోలేకపోయాను. నాకు ప్రపంచ పాఠాన్ని నేర్పిన ఒదిన.. కాని నిశ్చేష్టుడ్నై వుండిపోయాను అదేదో మత్తుమందు పీకలదాకా మెక్కినవాడిలా. అదేదో తెలియని అందాల్ని, కలల్ని అవతలిగట్టు మీద వున్న భవిష్యత్తులోచూస్తూ బుద్ధి విస్తరణలో స్వేచ్ఛ లేదని ఎవరో ఉర్దూ రచయిత్రి అన్న మాటలు ఎంత నిజం! భవిష్యత్తు మీద చాలా అలంకారాల్ని గీసుకున్నవాణ్ణి అయి మెదలకకూచున్నాను

నాకూ, అవతలి భవిష్యత్తుకూ మధ్య ఆగని గోదావరిలా ఒదిన. ఆమె సృష్టిలోని చిట్టచివరి స్త్రీ. నిర్జన పరిష్కృతమై



ఆకలి దప్పులకి మల్లే సౌందర్యంపట్ల అభిరుచి కూడా ఒక సహజమైన వాంఛే.

—క్రోచీ

* * *

తేనెటీగ పెద్దగా రోదిస్తూ పుష్పం చుట్టూ తిరుగుతుంది. పుష్పంలోకి ప్రవేశించాక చప్పుడు చెయ్యక నిశ్శబ్దంగా ఉంటుంది.

—రామకృష్ణ పరమహంస

* * *

గ్రంథకర్తలు తమ గ్రంథాల్లోని భావాలతో పాఠకులను కదిలించాలంటే వాటివల్ల వారు ముందు కదిలింపబడాలి.

—మేరీ కోరల్లీ

* * *

శాంతి కేవలం ఒక స్వప్నం మాత్రం కాదు. ప్రత్యక్షంగా ప్రజలకు అత్యవసరమైన విషయం. జీవితానికి పట్టుకొమ్మ.

—శాంతిబెర్తా

* * *

దేశంలో కుళ్ళును కడిగివేయదలుచుకుంటే నీవు దేశం లోపలే ఉండాలి

—ఆస్పిట్ జీక్

* * *

శూన్యంలో శాంతిని సాధించలేము.

—రాల్ఫ్ బంచ్

* * *

నీ పుటుకు నీవు సాధ్యమైనంతవరకు ఇతరులు ప్రతి ఒక్కరితోనూ సామరస్యంతో జీవించు.

—ష్వీటర్

సేకరణ :

—డి. తిరుమలేశ్వరరావు, వేమూరు

భీ రంగా రోధిస్తున్నట్టు అద్దంమీద ఇనప రేకుతో గీస్తే వచ్చే కంపరం పుట్టించే నవ్వు నవ్వి "చిన్న పిల్లాడివి భవిష్యదాశ వున్నవాడివి" అని నన్ను తీసుకుని ఇంటికి వచ్చేసింది.

పరీక్షలు వ్రాసి ఇంటికి వెళ్ళిపోతూ "వదినానన్ను క్షమించగలవా" అన్నాను ఆమెనవ్వి "ఛ. నువ్వేం అపకారం చేశావు నాకు. నిన్ను నా హృదయపు లో అరలో పెట్టి దాచానుగా. రేపు నువ్వు కలెక్టరు వయితే మరి మీ ఇంటికి రావద్దూ" అంది.

పరీక్షల్లో పాసయిన విషయం కూడా ఆమెకు చెప్పనేలేదు నేను. ఆ తర్వాత మరి కలవనేలేదు. ఆరేళ్ళ దుర్భరమయిన నిరుద్యోగ సోమరిజీవితం తర్వాత యిప్పు డిక్కడ. యిలా.

ఇప్పుడిక జీవితానికి భవిష్యత్తు లేదు. వున్నదంతా గతం. గతంలో చేసిన తప్పుకు పశ్చాత్తాపం. వొంటిచుట్టూ అశక్తత పొరలా కప్పుకొంది. నా వొళ్ళే నాకు భారంగా వుంది.

అర్ధరాత్రి దాటిన తర్వాత ఎప్పుడో అలానే నిద్రలోకి జారిపోయాను.

మరునాడు ఆమె యింటికి వెళ్ళలేదు. బిహేవియరిజమ్ మీద లెక్చెర్సు వినటానికి వెళ్ళాను. కాని ఆలోచన ఆమె మీదే. ఆమెకు పెళ్ళయిన సంగతి ఆమె మెళ్ళోని మంగళసూత్రమే చెప్పింది. బహుశా ఏ రెండో పెళ్ళివాడో అయివుంటాడు. వాడికి ఏ అభాగినో కని యిచ్చిపోయిన పిల్లల్ని ఈమె సాకుతో వుంటుంది. ఏ మిషను కుట్టో. ట్యూషన్లు చెప్పో కాస్త సంపాయిస్తుంది. పాతబస్తీలో ఏదో మురికి సందులోని ఏ రెండు గదుల యింట్లోనో సుందరమయిన జీవితం కోసం యాతన పడుతోంటుంది. ఆమె తుప్పు పట్టిన కవచం నీడన తెల్ల గులాబీ మొక్క పెంచేందుకు విఫలయత్నం చేస్తోంది. అది నేను చూడలేను.

నేను ఆతిథ్యానికే గనుక వెళ్తే ఆమె చాలా మర్యాదగా చూస్తుంది. అదంతా వొక చక్కని గణబద్ధమైన పద్యంలా వుంటుంది. కాని అది నిషిద్ధాక్షరి కావటం తప్పనిసరి. వాడు నా పక్కనే కూచొంటాడు. మధ్యలో దొంగముండా పరిశీలన కూడా చెయ్యవచ్చు.

ఆమె ఏచారోచేస్తూ అంటుంది. "ఉప్పు చాల్లేదేమో" అని మర్యాదకి.

"సదే. ఉప్పు చాలకపోతే నువ్విప్పుడు రిపేరుసేత్తూ కూచుంటా వేటి. ఏదో కానీక" అని కూడా అనగలడు ఆ దగుల్బాజీ.

అది అనుభవమయిన తర్వాత నా జీవితం నాకు మరింత సమస్య అయిపోతుంది. నేను చచ్చిపోవాల్సి వస్తుందేమో కూడా పశ్చాత్తాప భావంవల్ల.

ఆ ఇంటి వీధి గదిలో గోడమీద ఒక ఉత్తేజం కోసం తిలక్ కవిత పటం కట్టించి వేలాడదీస్తుంది. అందులోమాత్రం దిష్టి చుక్కలాగా వుంటుంది. "అడదాన్లా అద్భుతమైనదానా నిక్వణత్ వీణా అర్థం లేని మనుష్య చుట్టకొన్న పరమార్థానివి నువ్వు" అంటూ ప్రవహిస్తూ.

యూనివర్సిటీ నుంచి తిన్నగా ఊళ్ళోకి పోయి మిగిలిపోయిన పనులన్నీ పూర్తి చేసుకొని రూంకి వచ్చేశాను రాత్రి ఏడింటికి.

ఒక సిగరెట్ కొని హాయిగా దమ్ము పీల్చాను.

వుదయాన్నే సామానంతా సర్దేశాను. ఇక ప్రయాణమే తరవాయి.

ఎనిమిదింటికి ఆ రాత్రి చీకట్లో ఆమె నన్ను వెతుక్కుంటూ వచ్చింది. నన్నూ, నా ప్రయాణ సన్నాహాన్నీ చూసి "వెళ్ళిపోతున్నావన్నమాట. వెళ్ళి ఏంచేస్తావు. ఇంత త్వరగా వెళ్ళిపోతావని అనుకోలేదు" ఆమె కన్నుల్లో నీటిపొర కమ్మింది.

"మా వూరెళ్ళిపోయివ్యవసాయం చేసుకొంటాను. ఈ మానుష ప్రపంచాన్ని నేను భరించలేను. నేను సుఖంగా వుండగలిగేది ప్రకృతివొళ్ళో మాత్రమేనేమో. ఈ వేగవంతమయిన జీవితంలో నాకు భవిష్యత్ లేదు. నేనసమర్థుణ్ణి" వలవలా ఏడుద్దామనుకున్నాను. కాని కన్నీళ్ళు రాలేదు.

ఆమె చేతిలో పుస్తకం. పేరు చూశాను. శేష ప్రశ్న.

"దేశం శరత్‌బాబుని వొదిలి చాలా ముందుకువచ్చేసిందేమో" అన్నాను. ఆమె జాలిగా నవ్వి అంది. "కాని ఆ మిగిలిపోయిన ప్రశ్న మాత్రం ఇప్పటికీ అర్థం కాకుండానూ. అపరిష్కృతంగానూ వుండిపోలేదా."

ఆమెని నిశితంగా చూసి అడిగాను "వొదినా. సూటిగా చెప్పు. మీ సంసార జీవితం హాయిగా లేదూ?"

"చాలా ఆనందంగా వుంది."

వొక మహా మార్దంగికుడి విలయలయ వొక రెండో పెళ్ళి వాడి భార్యగా మురికి సందుల మధ్యలో తిరుగుతూ – 'చాలా ఆనందంగాజీవిస్తోంది' అవును. కావచ్చు. ఆమె వసంతలక్ష్మి కాని నేనే. వొకప్పుడు భవిష్యత్తు మీద ఆశకొద్దీ. యిప్పుడు బ్రతుకు పట్ల భయంకొద్దీ.... నిజం. వర్తమానానికి అపచారం చేసిన వాడ్ని జీవితం ఎప్పటికీ క్షమించదు.

"వదినా, ఈ పుస్తకం నాకియ్యవా. ఇది నాకు చాలా అవసరం" అన్నాను. నిజానికి నాకు కావలసింది అదికాదేమో. నాకు చాలా కావలసిందల్లా ఆ క్షణాన.... నా వసంతని కావలించుకొని ఆమె మెడ వొంపును ప్రియంగా పెదాలతో కీర్తించి కనీసం ఆ క్షణానైనా. కాని.... నేను అశక్తుణ్ణి అయినప్పటికీ ఆమెకు తెలుసు. ఏది యివ్వాలో. పుస్తకం కోసం ముందుకు చాపిన నా చేతిమీద ముద్దు మిగిల్చి చేయెత్తి ఆశీర్వదించి శేషప్రశ్నతో చీకట్లో తనదారి వెతుకుతూ వెళిపోయింది.

